THARANGALU DAILY NEWS
గురువారం, 14 మే , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# రేపల్లెవాడ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



• కొనుగోలు కేంద్రాల వద్ద సరుకు ఉత్పత్తి, నిలువ,రైతులు ఎదుర్కోంటున్న ఇబ్బందులపై కలెక్టర్ ఆరా

**ఇల్లందు ప్రతినిధి మే 13,( తరంగాలు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం రేపల్లె వాడ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలులో రైతులకు ఎదురవుతున్న సమస్యలపై అధికారులను ఆరా తీశారు. వర్షాల సూచన నేపథ్యంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం నిలువల కోసం కొనుగోలు కేంద్రాలకు సమిపంలో ఉన్న పంక్షన్ హాల్స్,ప్రభుత్వ సంబంధిత నిలయాలు,గిరిజన భవన్ వంటివి చూసి సరుకును తరలించాలని తెలిపారు. మార్కెట్ యార్డ్ గిడ్డంగులలో మొక్కల నిలువను,అకాల వర్షాలతో తడిచిన మొక్కలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ప్రధానంగా ఎదుర్కోంటున్న గన్ని బ్యాగ్స్,హమాలి, ట్రాన్స్ పొర్ట్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని హమి ఇచ్చారు. ఈ పరిశీలనలో వారి వెంట ఇల్లందు సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, రెపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద, స్ధానిక ఎంపీడీఓ దన్ సింగ్ , తాసిల్దార్ సూర్యనారాయణ , ఏవో సతీష్ , తదితరులు పాల్గోన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్..కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**పాలేరు ఆర్సీ,మే 13 (తరంగాలు) :** కూసుమంచి మండలంలోని పాలేరులో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సీపీ సునీల్ దత్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో కాంటాలు, గోనె సంచులు, లోడింగ్, హమాలీలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు రైతులకు ఎక్కడా ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వం సూచించిన విధంగా కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరూ అధైర్య పడొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, తహశీల్దార్ సైదులు, ఆర్ ఐ జ్యోతి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ విద్యార్థి నేత ఆర్. ఎల్. మూర్తికి డాక్టరేట్





**జఫర్గడ్ ప్రతినిధి, మే 13,(తరంగాలు):** మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన రాపర్తి శివయ్య, యాకమ్మల చిన్నకుమారుడైన ఆర్. ఎల్. మూర్తి కమ్యూనిస్టు భావజాలం కలిగిన కుటుంబ నేపథ్యంలో పెరిగారు. ఆయన సోదరుడు రాపర్తి రాజు ప్రస్తుతం జనగామ జిల్లా సీఐటీయూ అధ్యక్షుడిగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా పనిచేస్తున్నారు.ఆర్. ఎల్. మూర్తి ఉస్మానియా యూనివర్సిటీ సమాజ శాస్త్ర విభాగంలో"ఐడియలాజికల్ అలయన్స్ అండ్ ఎమర్జెన్సీ అఫ్ ఆల్టర్నెట్ పాల్టిక్స్ :ఆన్ ఏనాలాటికల్ స్టడీ అఫ్ తెలంగాణ స్టేట్ " అనే సమకాలీన రాజకీయ--సామాజిక అంశంపై లోతైన పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు.చిన్నతనం నుంచే చదువుపై ఆసక్తి, సమాజంపై అవగాహన కలిగిన ఆయన కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ మ్యాథమెటిక్స్, బీఈడీ పూర్తి చేశారు. అనంతరం నిజాం కళాశాలలో సోషియాలజీలో పీజీ, ఓయూ ఆర్ట్స్ కాలేజ్‌లో మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ పీజీ పూర్తి చేసి, అదే ఆర్ట్స్ కాలేజ్‌లో సమాజ శాస్త్రంలో పీహెచ్డీ పూర్తి చేశారు.ఒకవైపు విద్యను అభ్యసిస్తూ, మరోవైపు విద్యార్థుల హక్కులు, నిరుద్యోగ యువత సమస్యలు, ప్రజా అంశాలపై నిరంతరం పోరాడారు. ఎస్ఎఫ్ఐలో సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన ప్రయాణం రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి చేరుకోవడం ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించింది. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీలో ఆరు సంవత్సరాలు పనిచేసి దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించారు.ప్రస్తుతం డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేస్తూ నిరుద్యోగ యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారు.ఉద్యమాలు,ఆందోళనలు,అరెస్టులు,సభలు ఇవన్నీ మధ్య కూడా చదువును కొనసాగిస్తూ, సామాజిక బాధ్యతను మరచిపోకుండా ముందుకు సాగిన ఆయన ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది."పుస్తకాన్ని ఒక చేతిలో... జెండాను మరో చేతిలో..." పట్టుకొని సాగిన ఆయన జీవన ప్రయాణం అధ్యయనం మరియు పోరాటం కలిసి సాగవచ్చని నిరూపించింది. ఉద్యమ జీవితం ఎంత కఠినమైనదైనా, లక్ష్యంపై నమ్మకం ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆయన మరోసారి చాటి చెప్పారు.ఈ డాక్టరేట్ కేవలం వ్యక్తిగత విద్యా విజయమే కాకుండా, గ్రామీణ నేపథ్యంలోనూ ఉద్యమ జీవితాన్ని కొనసాగిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని నిరూపించిన విజయగాథగా పలువురు అభిప్రాయపడుతున్నారు.అధ్యయనం -- పోరాటం -- సామాజిక నిబద్ధత అనే విలువలను జీవితంలో ఆచరణలో చూపించిన ఆర్. ఎల్. మూర్తికి వచ్చిన ఈ గౌరవం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు, ఉద్యమ నాయకులు, విద్యార్థి--యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా అభినందనలు తెలిపారు.

# కేసముద్రంలో అభివృద్ధి పనుల జోరు ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే మురళి నాయక్, పరిశీలన



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే.13,తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న కోట్ల రూపాయల వేయంతో నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ వైద్యశాల, పాలిటెక్నిక్ , డిగ్రీ కళాశాలతో పాటు మున్సిపాలిటీలో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను సందర్శించి పనులను ఎమ్మెల్యే మురళి నాయక్ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకునీ భవన నమూనా, గదుల వివరాలు, సౌకర్యాల గురించి క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ 50 పడకల వైద్యశాల జిల్లా ప్రజలకు ఎంతో అవసరం. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ వైద్యశాలను మంజూరు చేసింది. నిర్మాణం పూర్తయితే జిల్లా వాసులకు అన్ని రకాల వైద్య సేవలు ఇక్కడే లభిస్తాయి. అందుకే పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలి. అవసరమైతే కేంద్రం నుండి అదనపు నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తాను అని తెలిపారు.అదేవిధంగా నిర్మాణం జరుగుతున్న ఆయా కళాశాలలు ఎకడమిక్ ఇయర్ వరకు అందించేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,అంబటి మహేందర్ రెడ్డి, రావుల మురళి,గుగులోత్ దస్రు నాయక్,నీలం దుర్గేష్,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్,బానోత్ వెంకన్న,కౌన్సిలర్లు వల్లందాస్ ఉమా – రవి, ధారావత్ కిషోర్, వేముల భారతి శ్రీనివాస్ రెడ్డి, కనుకుల సుభద్ర రాంబాబు,చిలువేరు సమ్మయ్య గౌడ్,గుంజపొడుగు రాజశేఖర్,వైద్యఅధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓ క్రాంతి, తహసిల్దార్ వివేక్,కేసముద్రం సీఐ. సత్యనారాయణ ,ఎస్ఐ. క్రాంతి కిరణ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు లో వెన్నం శ్రీకాంత్ రెడ్డి కీలక పాత్ర





• మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ప్రశంసలు..

• జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా శ్రీకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం..

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే.13,తరంగాలు:** జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో వెన్నం శ్రీకాంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని మంత్రి సీతక్క ,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, లు పేర్కొన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వెన్నం శ్రీకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తోందని తెలిపారు.వెన్నం శ్రీకాంత్ రెడ్డి పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుంచి పనిచేస్తూ కార్యకర్తలను సమన్వయం చేశారని, ఎన్నికల సమయంలో పార్టీ విజయానికి విశేష కృషి చేశారని కొనియాడారు.ప్రజలకు విద్యా, విజ్ఞాన సేవలు అందించే గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి శ్రీకాంత్ రెడ్డి కృషి చేస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి, యువతలో పఠనాసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

**మానుకోట కాంగ్రెస్ లో నయాజోష్...**

ప్రమాణస్వీకారం చేయించిన గ్రంథాల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రియాజ్..

ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, , ఎమ్మెల్యే మురళీ నాయక్,, డిసిసి అధ్యక్షులు ఉమా మురళీ నాయక్ , ,రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్య దర్శి ఝాన్సీ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మాజీ డిసిసి అధ్యక్షుడు భరత్ బాబు, సీపీఐ. జిల్లా కార్యదర్శి విజయ్ సారధి, అజయ్ సారధి , సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యులు రాధా, మున్సిపల్ చైర్మన్ జ్యోతి ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్ ,వైస్ చైర్మన్ మదన్ లోయ ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ అధికారి శ్రీలత ,యూత్ అధ్యక్షుడు సురేష్,బాలు చౌహన్ ,వార్డు కౌన్సిలర్ అరుణ, వివిధ వార్డు కౌన్సిలర్ లు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
గురువారం, 14 మే , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# గ్రామపంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



- గ్రామాల్లో త్రాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)
- మక్కలు, దాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి.
- కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి,
- ముఖ్యమంత్రి సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి.

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 13,తరంగాలు** :బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధ్యక్షతన జిల్లా స్థాయి అభివృద్ధి పనుల సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు, మహబూబాబాద్ ఎం.పి పోరిక బలరాం నాయక్, డాక్టర్ భూక్య మురళి నాయక్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క, మాట్లాడుతూ వేసవి తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో అత్యంత అధిక ప్రాధాన్యతగా త్రాగునీటి సమస్య రాకుండా క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ జిల్లా యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగాలని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినందున పద్దుల వారీగా ఖర్చులు చేసి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రస్తుతం ధాన్యం మొక్కజొన్నల కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వచ్చిన లక్ష్యాన్ని చేరుకోవాలని, ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల వ్యవస్థలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తుందని నిత్యం గ్రామాలు పట్టణాల పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు,కొంతమంది అభివృద్ధి పనులపై దుష్ప్రచారం చేస్తున్నారని అట్టివారిని సహించేది లేదన్నారు, రానున్న వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నూతన లైన్లు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించుకోవాలని అన్నారు,ముఖ్యమంత్రి సలహాదారు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,మాట్లాడుతూ వచ్చే జూన్ మాసంలో జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజ్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం, ఉద్యానవన శాఖ యూనివర్సిటీ, జెఎన్టియు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవన నిర్మాణాలు, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి, మున్సిపల్ తదితర శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగం పెంచి ప్రారంభోత్సవం శంకుస్థాపనలకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు,

గత సీజన్ తో పోల్చుకుంటే ఈ సీజన్లో మరి ధాన్యం, మొక్కజొన్నల దిగుబడి అధికంగా ఉన్నందున అందుకు తగిన విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బందిని హమాలీలను లారీలను, ట్రాక్టర్స్, డీసీఎం, తదితర సదుపాయాల ద్వారా ధాన్యాన్ని, మొక్కజొన్నలను కొనుగోలు చేసి వెంట వెంటనే తరలించాలని సూచించారు.పంట మార్పిడి విధానం పై రైతులకు అవగాహన కల్పించాలని ధాన్యంతో పాటు ఇతర వాణిజ్య పంటలను సాగు చేసేందుకు ప్రోత్సహించాలని తద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని కోతుల బెడద కూడా లేకుండా ఉంటుందని సూచించారు.జిల్లాలోని ఐదు మున్సిపల్ ప్రాంతాల అభివృద్ధి కోసం సుమారు 150 నుండి 200 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తూ ఉంటూ ఉండాలని సూచించారు,జిల్లాలో కొంతమంది నిరుపేదలు అటవీ భూములు, పోడు భూముల సమస్యలు ఉన్నందున అర్హులైన నిరుపేదలు అట్టి భూములలో నివాస స్థలాలు ఏర్పరచుకొని ఉన్నారని వారిని అటవీశాఖ అధికారులు కొంత ఇబ్బందులకు గురిచేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, పేద ప్రజల ను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రభుత్వ అధికారులు సహకరించాలని కోరారు,మక్కలు,ధాన్యం కొనుగోళ్లలో కొంతమంది కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అందుకు అధికారులు వారు చేస్తున్న పనుల వివరాలను వెంటవెంటనే తెలియపరచాలని సూచించారు,జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎవరైనా కబ్జాలకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు సూచించారు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో అధికారులు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం కోసం ముందస్తు చర్యలు తీసుకొని సాగాలన్నారు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోల పనితీరులలో పారదర్శకంగా వ్యవహరించి నిధులను సక్రమంగా వినియోగించే విధంగా పంచాయతీరాజ్ డిపిఓ చర్యలు తీసుకోవాలని సూచించారు.మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి సాధించుకోవాలని తెలిపారు.మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,మాట్లాడుతూ జిల్లాలో మక్కలు, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లాలో తక్కువ శాతం కొనుగోలు అయిందని తెలిపారు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ధాన్యం నిల్వల కోసం గోదాములను పరిశీలించాలని, ధాన్యాన్ని తరలించడం కోసం వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, హమాలీలను అధికంగా నియమించుకోవాలని సూచించారు.సమావేశానికి హాజరైన మంత్రి, రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు మక్కలు, దాన్యం కొనుగోళ్ల, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు నిర్వహణ తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ కార్యాలయ) నిర్మాణం వివరాలను కోరగా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ ఇప్పటికే దాదాపుగా పూర్తయిన కార్యాలయ పనులలో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకొని సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు.అనంతరం వారు చెప్పిన సూచనలు సలహాలు స్వీకరించుకుని సంబంధిత అధికారులకు జారీ చేసి ప్రత్యక్షంగా స్వయంగా పనులు సమస్యల పరిష్కారం నిమిత్తం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా ఫారెస్ట్ అధికారి విశాల్ బత్తుల, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మహబూబాబాద్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవ రెడ్డి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, డోర్నకల్, మరిపెడ తొర్రూరు, కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్లు , వైస్ చైర్మన్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్పంచులు కృషి చేయాలి





- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు
- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సర్పంచ్,వర్డ్ కౌన్సిలర్ల కీలక భూమిక పోషించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వర్ధన్నపేట ప్రతినిధి, మే 13,తరంగాలు** : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సర్పంచులు, ప్రజాప్రతినిధులు చురుకుగా పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు సూచించారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిల్ హాల్లో సర్పంచులు, కౌన్సిలర్లకు పాఠశాల విద్యా కార్యక్రమాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధికి సర్పంచులు వార్డు కౌన్సిలర్లు ముఖ్య భూమిక పోషించి తీర్చిదిద్దాలన్నారు.విద్యార్థులకు డిజిటల్ విద్య, ఎఫ్ఎల్ఎన్, స్టెమ్, ఖాన్ అకాడమీ వంటి ఆధునిక విద్యా కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ఫాస్ట్ పథకం అమలు చేయనున్నట్లు చెప్పారు.డీఈవో రంగయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, వరంగల్ ఆర్డీవో సుమ, ఎఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి,వైస్ చైర్మన్ షిభారాణి రాజేందర్, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.





# అగ్రస్థానానికి చేరుకున్న రబడ



ఐపీఎల్ 2026 సీజన్లో సౌతాఫ్రికా స్పీడ్స్టర్ కగిసో రబడ తన ప్రతాపాన్ని కొనసాగిస్తున్నాడు. అహ్మదాబాద్ వేదికగా మంగళవారం సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో రబడ నిప్పులు చెరిగే బౌలింగ్తో ప్రత్యర్థి టాప్ ఆర్డర్ను కుప్పకూల్చాడు. ఈ మ్యాచ్లో తన కోటా 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కొత్త బంతితో రబడ వేసిన స్పెల్ ఈ సీజన్లోనే అత్యంత ప్రమాదకరమైనదిగా నిలిచింది. పవర్ప్లేలోనే అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, స్మరణ్ రవిచంద్రన్ వంటి కీలక బ్యాటర్లను పెవిలియన్ పంపి హైదరాబాద్ టీమ్ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఈ అదిరిపోయే ప్రదర్శనతో రబడ ఐపీఎల్ చరిత్రలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఈ సీజన్ పవర్ప్లే ఓవర్లలో రబడ ఇప్పటివరకు మొత్తం 16 వికెట్లు సాధించాడు. తద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ పవర్ప్లేలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మిచెల్ జాన్సన్ (2013), ట్రెంట్ బౌల్ట్ (2020) రికార్డులను సమం చేశాడు. ప్రస్తుతం రబడ కంటే ముందు కేవలం మహమ్మద్ షమీ మాత్రమే ఉన్నాడు. షమీ 2023 సీజన్లో పవర్ప్లేలో 17 వికెట్లు పడగొట్టి టాప్లో ఉన్నాడు. రబడ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఈ రికార్డును బ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదనిపిస్తోంది. ప్రస్తుత 2026 సీజన్ పవర్ప్లే వికెట్ల చార్ట్లో కూడా రబడ అందరికంటే చాలా ముందున్నాడు. రబడ 16 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా, భువనేశ్వర్ కుమార్ 12 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. జోఫ్రా ఆర్చర్, మహమ్మద్ సిరాజ్ చెరో 9 వికెట్లతో తర్వాత స్థానాల్లో ఉన్నారు. రబడ ఎకానమీ కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, వికెట్లు తీయడంలో మాత్రం తనదైన మార్క్ చూపిస్తున్నాడు. వికెట్లు తీయడం వల్ల ప్రత్యర్థి టీమ్ రన్ రేట్ను కంట్రోల్ చేయడంలో రబడ సక్సెస్ అవుతున్నాడు. ఈ మ్యాచ్లో రబడ దెబ్బకు సన్రైజర్స్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. పవర్ప్లే ముగిసేసరికి హైదరాబాద్ స్కోరు కేవలం 34/4 మాత్రమే. ఈ సీజన్లో సన్రైజర్స్కు ఇది రెండో అత్యల్ప పవర్ప్లే స్కోరు కావడం గమనార్హం. అలాగే పవర్ప్లేలోనే 4 వికెట్లు కోల్పోవడం హైదరాబాద్ టీమ్కు ఈ సీజన్లో ఇదే మొదటిసారి. అంతకుముందు గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీలతో రాణించి తమ జట్టుకు 168 పరుగుల గౌరవప్రదమైన స్కోరు అందించారు. ఆ తర్వాత టార్గెట్ ఛేజింగ్లో సన్రైజర్స్ సెటిల్ అవ్వకుండా రబడ ఆరంభం నుండే ఒత్తిడి పెంచాడు. ముందుగా అభిషేక్ శర్మను ఎక్స్ట్రా పేస్ ఇంకా బౌన్స్తో అవుట్ చేసిన రబడ, ఆ వెంటనే ఇషాన్ కిషన్ను తన ట్రాప్లో పడేసాడు. తన స్పెల్ మధ్యలో స్మరణ్ రవిచంద్రన్ను కూడా అవుట్ చేసి హైదరాబాద్ అగ్రెసివ్ బ్యాటింగ్ లైనప్ను కకావికలం చేసాడు. ఈ సీజన్ అంతటా రబడ తన రా పేస్, అక్యురేట్ లెంగ్త్స్ తో బ్యాటర్లను భయపెడుతున్నాడు. పిచ్ ఎలాంటిదైనా సరే తన బౌలింగ్తో వికెట్లు రాబట్టడం రబడకు వెన్నతో పెట్టిన విద్య. గుజరాత్ టైటాన్స్ దగ్గర ఐపీఎల్లోనే అత్యంత పవర్ఫుల్ పేస్ అటాక్ ఎందుకు ఉందో రబడ మరోసారి నిరూపించాడు.

## ప్రభ్సిమ్రన్ వినూత్న ప్రదర్శన



ఐపీఎల్ వర్గాల్లో పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ హాట్ టాపిక్గా మారింది. వరుసగా నాలుగు ఓటములతో ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం చేసుకున్న ఆ జట్టు?పై విమర్శలు వస్తున్నాయి. ఇందు లో గత మూడు మ్యాచ్?ల్లో ఓపెనింగ్ బ్యాటర్ ప్రభ్?సిమ్రన్ సింగ్ విఫలమయ్యాడు. దీంతో అతడు ఫిట్?నెస్ కోల్పోయాడని, కేవలం వారం రోజుల వ్యవధిలోనే 10 కేజీల బరువు పెరిగాడని విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శలకు ప్రభ్?సిమ్రన్ వినూత్నంగా చొక్కా లేకుండా దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ రిప్లై ఇచ్చాడు.పంజాబ్ ఆడిన గత మూడు మ్యాచ్?ల్లో ప్రభ్?సిమ్రన్ స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరాడు. తొలుత గుజరాత్ టైటాన్స్?పై (15 పరుగులు) స్వల్ప స్కోరే చేసిన అతడు ఆ తర్వాత సన్?రైజర్స్ హైదరాబాద్పై (03 పరుగులు), ఢిల్లీ క్యాపిటల్స్?(18 పరుగులు)పైనా ఫెయిల్ అయ్యాడు. దీంతో అతడిపై విమర్శలు వచ్చాయి. ప్రభ్ సిమ్రన్ ప్రాక్టీస్?ను నిర్లక్ష్యం చేశాడని, అందుకే గత వారం రోజుల్లోనే 10 కేజీల బరువు పెరిగాడని ఆరోపణలు వచ్చాయి. దీని వల్లే అతడు ఫామ్, ఫిట్?నెస్ కోల్పోయాడని ప్రచారం జరిగింది.అయితే ఈ ప్రచారాలకు తనదైన శైలిలో ప్రభ్?సిమ్రన్ రిప్లై ఇచ్చాడు. ఇన్?స్టాగ్రామ్ స్టోరీలో లేటెస్ట్ ఫొటో ఒకటి షేర్ చేస్తూ, తనపై వస్తున్న విమర్శలకు చెక్ పెట్టాడు. ఈ ఫొటోలో అతడు ధర్మశాల ప్రాంతంలో ఓ వాటర్ ఫాల్? దగ్గర చొక్కా లేకుండా తీసుకున్న ఫొటోను అప్లోడ్? చేశాడు. బ్యాగ్రౌండ్?లో కొండల మధ్యలో నుంచి నీళ్లు పారుతున్నాయి. దీనికి 'ష్' (నిశబ్దం) అనే ఇమోజీని జోడించాడు. ఇందులో అతడు తన శరీరాన్ని ఫ్లెక్స్? చేసి చూపిస్తున్నాడు. దీంతో తాను ఫిట్?గానే ఉన్నానని చెబుతూ, తనపై వస్తున్న విమర్శలకు ఇలా కౌంటర్ ఇచ్చాడని నెటిజన్లు అనుకుంటున్నారు! ఈ సీజన్?లో ఫస్ట్? హాఫ్?లో ప్రభ్?సిమ్రన్ బ్యాటింగ్?లో రాణించాడు. మెరుపు ఆరంభాలు అందిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటిదాకా ఈ సీజన్?లో 10 ఇన్నింగ్స్?ల్లో అతడు 169 స్ట్రైక్ రేట్?తో 382 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు హాఫ్ సెంచరీలు ఉండడం విశేషం.

## వింత షాట్తో అదరగొట్టిన వాషింగ్టన్ సుందర్

ఐపీఎల్ 2026లో గుజరాత్ టైటాన్స్ దూసుకుపోతోంది. అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మంగళవారం జరిగిన మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ను 82 పరుగుల భారీ తేడాతో ఓడించి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్లో అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం వాషింగ్టన్ సుందర్ కొట్టిన ఆ అద్భుతమైన సిక్సర్. ఏకంగా గ్రౌండ్పై కూర్చుని మరీ కొట్టిన ఆ షాట్ను చూసి స్టేడియం మొత్తం ఒక్కసారిగా హోరెత్తిపోయింది. గుజరాత్ ఇన్నింగ్స్ 19వ ఓవర్లో ఈ వింత దృశ్యం చోటుచేసుకుంది. ఇషాన్ మలింగ వేసిన లో-ఫుల్ టాస్ బంతిని వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా డీల్ చేశాడు. దాదాపు నేలపై కూర్చుని, ఆ బంతిని డీప్ మిడ్ వికెట్ మీదుగా ఫ్లాట్ సిక్సర్గా మలిచాడు. ఈ షాట్ చూసిన గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లంతా డగౌట్లో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. క్రికెట్ చరిత్రలోనే ఇది ఒక అత్యంత అరుదైన, క్రియేటివ్ షాట్ అని విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.టాస్ గెలిచిన గుజరాత్ మొదట బ్యాటింగ్ చేపట్టింది.